Krishna patrika DT 07/01/13

# ఇబ్బందులు కలుగకుండా మెట్రో పనులు




**హెచ్ఎంఆర్ఎల్‌కు రెండు అవార్డులు**

**సివిల్ ఇంజనీరింగ్‌లో కొత్త పుంతలు ఏర్పాటు చేయాలి**

**విజ్ఞానజ్యోతి కళాశాల విద్యార్థులకు మెట్రో ఎండీ క్లాసు**

హైదరాబాద్, జనవరి 6: అభివృద్ధి చెందుతున్న దేశాలలో సివిల్ ఇంజనీరింగ్ పనులలో కొత్త కొత్త విధానాలను ఆవిష్కరించేందుకు విద్యార్థులు నిత్యం రిసెర్చ్ చేయాలని మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంవిఎస్ రెడ్డి కోరారు. వివిఎస్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, బాచుపల్లిలో మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్' అన్న సదస్సులో ఎన్వివిఎస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.



సివిల్ నిర్మాణాలలో ఎన్నో సమస్యలు ఎదురౌతున్నాయని వాటిని అధిగమించేందుకు విద్యార్థులు తమ మేదస్సుకు పదును పెట్టాలని కోరారు. దేశంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకనుగుణంగా ముందుకు దూసుకెళ్లాన్నారు. 2030 సంవత్సరానికి 900కోట్లకు జనాభా పెరుగుతుందని దీంతో విద్యుత్ వాడకం, ఆర్థిక ఇబ్బందులు తదితరాలు ఎదురుకాగలవన్నారు. దీన్ని ఎదుర్కొనేందుకు దేశంలో ఉన్న వనరులను వినియోగంలోకి తీసుకవచ్చేందుకు సివిల్ ఇంజనీరింగ్ కృషి చేయాల్సి వస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో మెట్రో రైలును ప్రతిష్టాత్మకంగా చేపట్టామని, నిర్మాణానికి ఎదురయ్యే సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమించి ముందుకు వెళ్తున్నామని రెడ్డి వివరించారు. మెట్రో నిర్మాణంలో 40శాతం సివిల్ ఇంజనీర్లు చాలెంజ్‌గా తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు నిర్వహిస్తున్నారన్నారు. మెట్రోరైలు మార్గంలో భారీ ఎత్తున చెట్లు పెంచడం జరుగుతున్నదన్నారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భారీ యంత్రాల సహాయంతో మెట్రో నిర్మాణం కొనసాగుతున్నదన్నారు. మెట్రో ప్రాజెక్టు పనులు నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు రెండు అవార్డులు అందుకున్నట్లు చెప్పారు. ఇందులో 'ద బెస్ట్ ఇంజనీరింగ్ ప్రాజెక్టు ఆఫ్ ఇయర్ 2013ను న్యూయార్క్ (రాయల్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ యాక్సిడెంట్స్), గోల్డ్ అవార్డు ఫర్ కన్‌స్ట్రక్షన్ సేఫ్టీ అందుకున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్‌కు సంబంధించిన పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.